ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 104 బుధవారం 04-11-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మెకు టీడీపీ సంఘీభావం

ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి.. వేతనాలు పెంచాలి



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ తిరుణగరి జ్యోత్స్న డిమాండ్ చేశారు. పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు ఆమె సంఘీభావం తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు సంజయ్ కుమార్, టీడీపీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతితో కలిసి సమ్మె శిబిరాన్ని సందర్శించి ఉద్యోగులకు మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా జ్యోత్స్న మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని, వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళా ఉద్యోగులకు కేడర్‌తో సంబంధం లేకుండా 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. విధుల్లో ఉండగా ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు.ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ సంజయ్ కుమార్, కోటగిరి పాపయ్య, మహిళా నాయకురాళ్లు షరీఫా, అంజలితో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పాల్గొన్నారు

ఓపిక నశించింది.. మా కార్యకర్తల జోలికొస్తే నీకు నిద్రలేని రాత్రులు చేస్తా..

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని.. హెచ్చరించిన బిఆర్ఎస్ సీనియర్ నేత మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

గత 35 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న.. ఏనాడూ పదవులను ఆశించలేదు.. కేవలం ప్రజాసేవ లో మరియు కార్యకర్తల కష్ట సుఖాల్లో తోడున్న అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్ అన్నారు. మా ఓపిక నశించింది. మా కార్యకర్తల జోలికి వస్తే ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి నిద్రలేని రాత్రులు చేస్తా అని హెచ్చరించారు.వడ్డేపల్లిలోని వారి నివాసంలో దాస్యం విజయ్ భాస్కర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అయ్యా రాజేందర్ రెడ్డి మీరంటే ఎంతో కొంత సానుభూతి ఉండేది.. దశమ గ్రహం మీ దశ దిశలు మార్చక ముందే దారిలో పెట్టుకోండి.. అసలే అనుకోకుండా ఎమ్మెల్యే అయినవ్. మొత్తానికే నిన్ను రాజకీయాలకు కూడా దూరం చేసేలా ఉన్న దరిద్రపు దశమ గ్రహం.పశ్చిమ నియోజక వర్గం లో ఇతర పార్టీల నాయకులు మమ్మల్ని రాజకీయంగా విమర్శ లు చేసిన వ్యక్తిగతంగా మాతో కలిసిమెలిసి ఉంటారు.నువ్వు ఇక్కడ ఉన్నవే.. దశమగ్రహం మీ దశ దిశలు మార్చకముందే దారిలో పెట్టుకోండి.. ఇక్కడ మామా పేరు చెప్పి తెర వెనుక ఉండి చిల్లర వేషాలు వేస్తే సహించేది లేదు బిడ్డా.మా అన్నలు మంత్రిగా, చీఫ్ విప్ సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా పని చేసినప్పటికీ కూడా నేను ఏనాడు మితిమిరి ప్రవర్తించ లేదు.

చట్టానికి లోబడి ప్రజా సేవే లక్ష్యంగా మమ్మల్ని నమ్ము కున్న కార్యకర్తలకు అండగా ఉన్నాను. బిడ్డ అధికారం ఉంది కదా అని అడ్డగోలుగా మా కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తే నిన్ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. విజయ భాస్కర్ అంటే ఏందో.. మీ మామను మీ కాంగ్రెస్ కార్యకర్తలను అడుగు చెప్తారు వాళ్ళు. ఒక శాసన సభ్యుడి క్యాంపు కార్యాలయం దగ్గర బీరు బాటిల్ తగి దానిని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో విసిరెపించడం నీ చిల్లర తనానికి నిదర్శనం. రాజేందర్ రెడ్డి మాట మాట్లాడితే అభివృద్ధి అంటున్నారు. మీరు చేసిన అభివృద్ధి కేవలం మేము నిధులు మంజూరు చేసి శంకు స్థాపనలు చేసిన వాటిని ప్రారం భించుకోవడమేనా.మీకు దమ్ముంటే చర్చకు రండి మేము చేసిన అభివృద్ధి ఎంతో.. మీరు చేసిన అభివృద్ధిని ఏంటో తేల్చుకుందా. బిడ్డ దశమ గ్రహం ఇదే నీకు ఫస్ట్ ఢ లాస్ట్ వార్మింగ్.. ఇక ముందు అనవ సరం నా బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల జోలికి వస్తే నీ దశ దిశలు దద్దరిల్లి పోతాయి అని దాస్యం విజయభాస్కర్ హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొ రేటర్ సోదా కిరణ్, జోరిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కెడిసిసి బ్యాంకు అధ్యర్యంలో మృతుని కుటుంబానికి భీమా చెక్కు అందజేత..

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని మనాల గ్రామం కు చెందిన సిలివేరు కిషన్ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు.తనకు నామిని అయినా భార్య సిలివేరు శ్యామల కు 200000/-(రెండు లక్ష ల రూపాయల బీమా)ప్రధాన మంత్రి జీవన జ్యోతి గ్రామీజీజీడీ) బీమా చెక్కు ను ఖణజజ బ్యాంకు మేనేజర్ హరిప్రసాద్ మరియు ఉప సర్పంచ్ తిరుపతి గ్రామ పంచాయతీ హనుమాన్ చౌరస్తా లో అందజేశారు. అనంతరం మేనేజర్ హరిప్రసాద్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు బీమా సదుపాయం కల్గి ఉండాలి అని మరియు ఆపద సమయంలో బీమా కొండంత అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ మరియు జఖీరా కౌన్సిలర్ లు వెంకటేష్. రమేష్. విజయ్. మరియు ఎఎఇఇ బ్యాంకు సిబ్బంది మరియు డైరెక్టర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

నగర శివారులో భారీగా నకిలీ కరెన్సీ సీజ్..

రూ.6.7 కోట్లు స్వాధీనం, నలుగురు అరెస్ట్




(హైదరాబాద్)

హైదరాబాద్ నగర శివార్లలో భారీగా చలామణి చేసేందుకు సిద్ధం చేసిన నకిలీ కరెన్సీ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక పోలీసులు, స్పెషల్ ఆపరేషన్ టీమ్ నిర్వహించిన జాయింట్ ఆపరేషన్‌లో ఏకంగా రూ.6.7 కోట్ల ముఖ విలువ కలిగిన నకిలీ నోట్లు బయటపడటం తీవ్ర కలకలం రేపింది.

అక్కడికక్కడే నలుగురి అరెస్ట్.. విశ్వసనీయ సమాచారం ఆధారంగా రంగంలోకి దిగిన పోలీసులు, అబ్దుల్లాపూర్ మెట్ పరిసర ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నకిలీ కరెన్సీని రహస్యంగా తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకుని సోదాలు చేయగా కోట్ల రూపాయల దొంగ నోట్లు లభ్యమయ్యాయి. ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

వారి వద్ద నుంచి రూ.6.7 కోట్ల నకిలీ కరెన్సీతో పాటు వాహనాన్ని, మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. ఇంత భారీ మొత్తంలో నకిలీ నోట్లు ఎక్కడి నుంచి ముద్రించి తీసుకువచ్చారు, వారి వెనుక ఉన్న ప్రధాన సూత్రధారులు ఎవరు? మార్కెట్లో చలామణి చేసేందుకు ఎవరికైనా అందజేస్తున్నారా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పండుగలు, ఎన్నికలు, వ్యాపార లావాదేవీల సమయాల్లో ఈ నోట్లను మార్కెట్లోకి పంపేందుకు ప్లాన్ చేశారా అనే అంశంపై నిందితులను తీవ్రంగా విచారిస్తున్నారు.

కాళేశ్వరంలో భూసేకరణ పేరుతో రైతులకు శఠగోపం.. గుంటకు లక్షలు.. ఇచ్చేది వేలల్లోనే..



కిషన్ ప్రత్యక్ష సాక్షి, మహదేవ్‌పూర్

దక్షిణ కాశీగా పేరొందిన కాళేశ్వరంలో అష్ట తీర్థాలు, ఘాట్ల అభివృద్ధి పేరుతో జరుగుతున్న భూసేకరణ రైతుల పాలిట శాపంగా మారిందనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. గుంట భూమి లక్షల్లో పలుకుతున్న చోట, ప్రభుత్వం మాత్రం మార్కెట్ వాల్యూ పేరుతో మమ అనిపిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెయిన్ ఘాట్ ఏర్పాటు మొదలుకొని నేటి వరకు జరుగుతున్న ప్రతి భూసేకరణలోనూ నష్టపోతున్నది రైతేనని వారు వాపోతున్నారు.

గుంటకు లక్షల్లో.. ఇచ్చేది వేలల్లోనే.!:

కాళేశ్వరంలో ప్రస్తుతం గుంట భూమి ధర బహిరంగ మార్కెట్ లో రూ. 2 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు పలుకుతోంది. గోదావరి ఒడ్డున, ఆలయానికి, ప్రయాణ ప్రాంగణానికి దగ్గరగా ఉండే భూములకు ఇంకా ఎక్కువే. కానీ అధికారులు మాత్రం గవర్నమెంట్ మార్కెట్ వాల్యూతో ఎకరానికి లక్షలు అంటూ లెక్కలు కడుతున్నారు. బయట మేము గుంట అమ్ముకుంటే లక్షలు వస్తాయి. ప్రభుత్వం మాత్రం అదే గుంటకు వేలల్లో ఇచ్చి సరిపెడుతోందని, ఇదేం న్యాయమని రైతులు ప్రశ్నిస్తున్నారు.

ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అటకెక్కిందా.?:

గోదావరి మెయిన్ ఘాట్ ఏర్పాటు నుండి నేటి వరకు భూములు పోగొట్టుకున్న రైతులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తించలేదంటూ పలువురు రైతులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం గుంట భూమి పోయినా ఆర్ అండ్ ఆర్ ఇవ్వాల్సి ఉండగా, అధికారులు తమకు తోచిన నిబంధనలు అమలు చేసి రైతులను నష్ట పరుస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. మెయిన్ ఘాట్ నుండి నేటి సరస్వతీ ఘాట్ వరకు, ప్రతిసారీ భూములు ఇచ్చింది రైతులే, నష్టపోయింది రైతులే. అభివృద్ధి ఫలాలు మాత్రం కాంట్రాక్టర్లకు, వ్యాపారులకే దక్కుతున్నాయని వారు విమర్శిస్తున్నారు. సరైన మార్కెట్ ధర, పూర్తి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి న్యాయం చేయాలని, లేకుంటే జరగబోవు భూసేకరణను అడ్డుకుంటామని రైతులు హెచ్చరిస్తున్నారు.

మహిళా వ్యాపార అభివృద్ధికి మరో ముందడుగు

మంథనిలో మహిళా బజార్ విజయవంతం



టి.టిసత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని మంగళవారం నవచైతన్య సంఘం మంచిర్యాల సభ్య రాలు శ్రీమతి ఎల్.మమతా రెడ్డి మహిళా వ్యాపారులను ప్రోత్సహించే ఉద్దేశంతో మహిళా బజార్‌ను విజయ వంతంగా నిర్వహించారు.

డిజిటల్ మహిళా సంఘం అనేది డిజిటల్ మహిళా వ్యవస్థాపకురాలు డా. ఆశ్లేష మామ్ ముఖ్యమైన ఆశ యంతో ఏర్పడిన ఒక మహిళా అభివృద్ధి వేదిక. కెరీర్ బ్రేక్ తీసుకున్న మహి ళలు, ఇంటి బాధ్యతలతో తమ ప్రతిభను పక్కన పెట్టిన మహిళలు, అలాగే తమ సొంత వ్యాపారాలను ప్రారంభించాలనుకునే మహిళలను ఎంటర్ ప్రెన్యూర్స్‌గా తీర్చిదిద్ది, అన్ని రంగాల్లో మహిళల అభి వృద్ధికి తోడ్పడటమే ఈ సంఘం ముఖ్య ఉద్దేశ్యం.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాయలసీమతో పాటు ఉత్తరాది ప్రాంతాల్లో కూడా డిజిటల్ మహిళా సభ్యులు ఉన్నారు. ప్రతి జిల్లాలోని మహిళలను ఒక సంఘంగా ఏర్పాటు చేసి, వారికి వ్యాపార అవకాశాలను కల్పిస్తూ, మహిళా బజార్ల ద్వారా తమ ఉత్పత్తులు మరియు సేవలను ప్రజలకు పరిచయం చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. అంతేకాకుండాయూట్యూబ్ , ఇంస్టాగ్రామ్ , ఫేసుబుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా మహిళల వ్యాపారాలను ప్రమోట్ చేస్తూ, వారి అభివృద్ధికి డిజిటల్ మహిళా సంఘం అండగా నిలుస్తోంది. బుధవారం మంథని పెంజేర్ కట్టలో జరిగిన మహిళా బజార్‌లో...నవచైతన్య సంఘం మంచిర్యాల సభ్యులు కూడా తమ స్టాల్స్ ఏర్పాటు చేసుకుని పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీమతి మధురి కొత్త -- అధ్యక్షురాలు శ్రీమతి జోష్ణ -- కోశాధికారి శ్రీమతి రేవతి -- శిక్షణాధికారి నవచైతన్య సంఘం మంచిర్యాల సంఘమిత్రలు పాల్గొన్నారు.

నరకాసుర వద ఉత్సవానికి పలువురికి ఆహ్వానం..



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ నగరంలోని రంగశాయిపేట 42వ డివిజన్ లో నవంబర్ 6వ తేదిన జరిగే నరకాసుర వధ కార్యక్రమానికి హాజరు కావాలని మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, బీజేపీ రాష్ట్ర నాయకులు కొల్లూరి యోగానంద్ , రిటైర్డ్ ఉపాధ్యాయుడు దామారకొండ సదానందం, బి జె పి లీగల్ సెల్ అధ్యక్షులు శేర్ల అనిల్, ప్రసాద్, కాంగ్రెస్ డివిజన్ నాయకులు దామెరకొండ కరుణాకర్, ఏ కె ఆర్ కన్స్ట్రక్షన్స్ వారిని మరియు రంగశాయిపేట ఆర్ పి లను నరకాసుర వధ ఉత్సవ కమిటీ సభ్యులు నరకాసుర ఉత్సాహానికి రావాలని ఆహ్వానించడం జరిగినది..

టిఆర్ఎస్ కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీగా చెట్లపల్లి సురేందర్ గౌడ్..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్టుపల్లి టౌన్

జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీగా చెట్లపల్లి సురేందర్ గౌడ్, మహిళా విభాగం అధికార ప్రతినిధిగా చెట్లపల్లి మీనా ను నియ మించారు. మాపై నమ్మ కంతో బాధ్యతలు అప్ప గించిన ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల కవిత, డాక్టర్ రఘు కు కృతజ్ఞతలు తెలిపారు.

భద్రకాళి దేవాలయంలో చాగంటి కోటేశ్వరరావు ప్రత్యేక పూజలు..



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని మంగళవారం ఆధ్యాత్మిక వేత్త ప్రముఖ ప్రవచనకర్త డా॥ చాగంటి కోటేశ్వర రావు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన కోటేశ్వర రావుకి ఆలయ చైర్మన్ డా॥ బి. శివసుబ్రహ్మణ్యం మరియు ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మయూరి రామేశ్వర్రావు, కమటం వేణుగోపాల్, మాడిశెట్టి సతీష్, కల్లూరి పవన్ కుమార్, చిదురాల అంజనీ దేవి, పేరాల శ్రీనివాస రావు, రమేష్ చంద్ భంగ్, డా॥ వాసవీ రెడ్డి మరియు ప్రధానార్చకులు శ్రీభద్రకాళి శేషులు పూర్ణకుంభంతో, వేదస్వస్తితో ఘనస్వాగతం పలికారు. ముందుగా గోకులంలో గోప్రదక్షిణ చేసి అనంతరం శ్రీ వల్లభ గణ పతిని దర్శించిన తర్వాత అమ్మవారి ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింప జేశారు. పూజానంతరం ఆలయ మహామంపడపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వ హించిన తదుపరి భక్తులను ఉద్దేశ్యించి తమ ప్రవచనం జరిపారు. ఈ సందర్భముగా చాగంటి కోటేశ్వరరావు గారి ప్రవచనం వినుటకు అనేక మంది భక్తులు ఆలయానికి చేరుకున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని.. విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యేలు.. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు





సాయి.. ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

కాకతీయ విశ్వవిద్యాలయ యువజన విభాగం ఆధ్వర్యం లో పట్టభద్రులు, అధ్యాపకు లతో ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో ఆత్మీయ సమావేశం జరిగింది. నల్లగొండ- ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహకా ల్లో భాగంగా కాకతీయ విశ్వవిద్యాలయ యువజన విభాగం ఆధ్వర్యంలో యూనివర్సిటీ ప్రొఫెసర్లు, అధ్యాపకులు మరియు పట్టభద్రులైన విద్యార్థులతో భారీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి అతిథులుగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, హనుమ కొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, భూపాల పల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, తెలం గాణ తెలుగు అకాడమి ఛైర్మన్ ప్రొ.వెంకటనారాయణ, పాల్గొ న్నారు.సమావేశంలో హనుమ కొండ జిల్లా డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయ యువజన విభాగం పట్టభద్రులను, మేధావులను ఏకం చేస్తూ ఇంతటి అద్భుతమైన సన్నా హక సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠా నం ఒక ఉన్నత విద్యావంతు డు,నాలుగు తరాలుగా కాంగ్రెస్ సిద్ధాంతాల కోసం నిలబడిన ఒక ప్రతిష్టాత్మక రాజకీయ కుటుంబ వారసుడైన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడం మనందరికీ గర్వకారణం. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ప్రజాబలం ఉంది. గత 2024 ఉపఎన్నికల సమయంలో ఓటర్ల నమోదు ఒక ఎత్తు అయితే, ప్రస్తుత ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియ (ఫామ్-18) ముగింపు దశకు వచ్చేసరికి,నల్గొండ-ఖమ్మం-వరంగల్ 3 జిల్లాల్లో రికార్డు స్థాయిలో 4.58 లక్షలకు పైగా పట్టభద్రులు ఓట్లు నమోదు చేసుకున్నారు. కేవలం హనుమ కొండ జిల్లా నుంచే 43,997 మంది పట్టభద్రులు ఓటరుగా నమోదు కావడం ఇక్కడి కాంగ్రెస్ శ్రేణుల కష్టానికి నిదర్శనం. గత అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ స్థానం నుండి నాయిని రాజేందర్ రెడ్డిని గెలిపించి పట్టభద్రులు కాంగ్రెస్ వైపు నిలిచారు. ఉ మ్మడి జిల్లాలో మొత్తం 34 అసెంబ్లీ స్థానాలకు గాను 32 స్థానాల్లో కాంగ్రెస్ శాసనసభ్యులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ తిరుగులేని బలంతో, పట్టభద్రులైన యువత, న్యాయవాదులు, అధ్యాపక లోకం అంతా ఏకతాటిపైకి వచ్చి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను" అని పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయంలో యువజన విభాగం ఆధ్వర్యంలో ఇంతటి భారీ ఎత్తున ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసి,నన్ను ఆశీర్వదిం చడానికి మేధావులను, ప్రొఫెసర్లను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన వారికి నా హృదయపూర్వక కృతజ్ఞ తలు. మా కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో, ఇక్కడి ప్రజలతో నాలుగు తరాల అనుబంధం ఉంది. నా తండ్రి దివంగత రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఐదుసార్లు ఎమ్మెల్యే గా, క్యాబినెట్ మంత్రిగా ప్రజలకు చేసిన సేవలే నాకు మార్గదర్శకం. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ పూర్తి చేసి, అమెరికా లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన ఒక విద్యా వంతుడిగా, యువజన కాంగ్రెస్ నుండి నేటి వరకు పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఒక కార్యకర్తగా పట్టభద్రులు, నిరుద్యోగ యువత మరియు ఉద్యోగుల సమస్యలపై నాకు సంపూర్ణ అవగాహన ఉంది. అధిష్ఠానం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మీ అందరి ఆశీస్సులతో శాసన మండలికి ప్రాతినిధ్యం వహించి సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నాను.

ప్రస్తుతం మన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ముఖ్యంగా కాకతీయ విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. యూనివర్సిటీలో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు కొత్త టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులను అందుబాటులోకి తేవడానికి, యువతను ఉద్యోగ సృష్టికర్తలుగా మార్చేలా 'కే-హబ్' ద్వారా స్టార్టప్, ఆవిష్కరణల హబ్‌గా బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. విద్యా ప్రమాణాలను పెంచేందుకు ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పాటు వర్సిటీ నిధుల కొరతను తీర్చడానికి గ్రాంట్-ఇన్-ఎయిడ్ కింద భారీగా బడ్జెట్ కేటాయింపులకు ప్రభుత్వం సానుకూలంగా ఉంది.

రాష్ట్రంలో మన ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాలు, విద్యా రంగ సంస్కరణలు వేగవం తంగా చేస్తోంది. శాసన మండలిలో విద్యావంతుల, ఉద్యోగుల గొంతుకగా నిలబడి, కాకతీయ యూనివర్సిటీ సమస్యలను సైతం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సంపూర్ణ న్యాయం చేయడమే నా ధ్యేయం. నాపై నమ్మకంతో అధిష్ఠానం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని,మీ అందరి ఆశీస్సు లతో శాసనమండలికి ప్రాతి నిధ్యం వహించి సేవ చేయడా నికి సిద్ధంగా ఉన్నాను అని అన్నారు.

వరి సాగులో ముందున్నా.. ఐకేపీ కళ్లం లేక రైతులకు అవస్థలు..

కిషన్ ప్రత్యక్ష సాక్షి, మహదేవ్‌పూర్

పలిమెల మండలంలోని పంకెన గ్రామంలో వరి సాగు విస్తీర్ణం అధికంగా ఉన్నప్పటికీ, రైతులకు ధాన్యం ఆరబెట్టుకునేందుకు ఐకేపీ వడ్ల కళ్లం అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరి సాగులో ముందున్న గ్రామానికి కనీసం ధాన్యం ఆరబెట్టుకునే సదుపాయం లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని కుల సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ పీక కిరణ్ మౌర్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండేళ్ల క్రితం వరకు గ్రామంలో ఐకేపీ వడ్ల కళ్లం అందుబాటులో ఉండేదని, వరి కోతల సమయంలో రైతులు తమ ధాన్యాన్ని అక్కడే సులభంగా ఆరబెట్టుకునేవారని గుర్తుచేశారు. అయితే గత రెండేళ్లుగా ఆ సదుపాయం లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధాన్యం ఆరబెట్టుకునేందుకు సరైన స్థలం లేక రైతులు తమ ఇంటి ఆవరణల్లో, పెరట్లో ధాన్యాన్ని ఆరబోసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అనుకోకుండా వర్షాలు కురిస్తే ధాన్యం తడిసి నాణ్యత దెబ్బతిని రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు రహదారులపై ధాన్యం ఆరబెట్టడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని



పేర్కొన్నారు. పంకెన గ్రామంలో అధిక సంఖ్యలో రైతులు వరి సాగు చేస్తున్న నేపథ్యంలో వారి అవసరాలను గుర్తించి ఐకేపీ వడ్ల కళ్లాన్ని పునరుద్ధరించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పంకెన గ్రామంలో తక్షణమే వడ్ల కళ్లం నిర్మాణానికి చర్యలు చేపట్టి రైతుల ఇబ్బందులు తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా అధికారులను పీక కిరణ్ మౌర్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల జేఏసీ జిల్లా కో-కన్వీనర్ దాసరి రమేష్, ఐతే బాపు, వేల్పుల రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం.. అరాచక శక్తులను తరిమికొడదాం..

ప్రముఖ న్యాయవాది కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఆగ్రహం..



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని వరంగల్ చౌరస్తాలో గల కే కన్వెన్షన్‌లో "సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ" ఆధ్వర్యంలో మేధావుల సదస్సు నిర్వహించబడింది. ప్రముఖులు కుసుమ సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం - అరాచక శక్తులను తరిమికొడదాం అనే అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది కొండపల్లి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

సదస్సులో ముఖ్యఅతిథి కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీలతో కూడిన కాంగ్రెస్ కూటమి దేశంలో అరాచక శక్తులను ప్రోత్సహిస్తూ, రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థలపై బురదజల్లుతోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశంలో ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియ చట్టప్రకారం సక్రమంగా పూర్తయిన తర్వాతనే కదా కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. అక్కడ అధికారంలోకి వచ్చినప్పుడు సక్రమంగా అనిపించిన సవరణ ప్రక్రియ, ఇక్కడ తెలంగాణకు వచ్చేసరికి కాంగ్రెస్ కి ఎందుకు తప్పుగా కనిపిస్తోందని, అక్కడ లేని ప్రశ్నలు, అభ్యంతరాలు ఇక్కడ ఎందుకు లేవనెత్తుతున్నారని ఆయన గట్టిగా నిలదీశారు.

రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే, మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ కూటమి అధికారంలోకి రావడానికి ఒకటా, అధికారంలో ఉన్నప్పుడు మరొకలా ప్రవర్తిస్తూ ద్వంద్వ ప్రమాణాలను అవలంబిస్తోందని ప్రముఖ న్యాయవాది కొండపల్లి శ్రీధర్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియ సక్రమంగా పూర్తయిన తర్వాతనే కదా కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికార పీఠాన్ని దక్కించుకుందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. అక్కడ వ్యవస్థలపై లేని అభ్యంతరాలు, లేవనెత్తని ప్రశ్నలు.. ఇక్కడ తెలంగాణలో ఎందుకు తెరపైకి తెస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా నిలదీశారు. ఓటర్ల జాబితాలో ఏవైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండే బూత్ లెవెల్ ఆఫీసర్ ను సంప్రదించి చట్టప్రకారం పరిష్కరించుకోవాలనే కనీస అవగాహన లేకుండా, ప్రతి చిన్న విషయానికి ఢిల్లీకి వెళ్లి రాజకీయం చేయడం కాంగ్రెస్ కూటమి అరాచక వైఖరికి, వ్యవస్థలపై వారికి ఉన్న అగౌరవానికి నిదర్శనమని మండిపడ్డారు.నేటి ఆధునిక సమాజంలో, ముఖ్యంగా జెడ్ జెనరేషన్ యువతను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న అరాచకాలు, వికృత చేష్టలు పరాకాష్టకు చేరాయి. దేశ భవిష్యత్తును మార్చాల్సిన యువతను తప్పుదోవ పట్టిస్తూ, వారి వెనుక దాక్కుని రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోంది.

సదస్సులో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మేధావులు, యువత, విద్యావంతులు నడుం బిగించాలని, ఓటు హక్కు నమోదును ఒక సామాజిక బాధ్యతగా చేపట్టాలని పిలుపునిచ్చారు. మేధావులు, విద్యావంతులు, మరియు చైతన్యవంతమైన యువత ఈ అరాచక శక్తుల వెనుక ఉన్న అసలు రంగును గుర్తించాలి. ఇలాంటి వికృత రాజకీయాలను తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగరానికి చెందిన పలువురు ప్రముఖ మేధావులు, న్యాయవాదులు, విద్యాసంస్థల ప్రతినిధులు మరియు ప్రజాస్వామ్యవాదులు పాల్గొని సదస్సులో అంశాలపై చర్చించి విజయవంతం చేశారు.

కాళేశ్వరంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ



కిషన్ ప్రత్యక్ష సాక్షి, మహదేవ్‌పూర్

కాళేశ్వరం: మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు రేవెల్లి సంతోష్, సతీష్‌ల తల్లి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ డయాలసిస్ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆయన వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఆలయ మాజీ ధర్మకర్త అడప సమ్మయ్య నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పుట్ట మధూకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాతావరణ కాలుష్యంపై పొల్యూషన్ బోర్డ్ అధికారికి వినతి పత్రం సమర్పించిన న్యూ హేమ నగర్ కాలనీవాసులు..

ప్రత్యక్ష సాక్షి హైదరాబాద్

హైదరాబాదు నగరంలోని న్యూ హేమ నగర్ కాలనీలో పోలీసులు కాలుష్యంతో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని కాలనీ అధ్యక్షుడు కటకం రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం కాలుష్య నియంత్రణ మండలి బోర్డ్ అధికారి రఘుకు వినతిపత్రం సమర్పించారు. కాలుష్యంతో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని ఢిల్లీ తరహాలో హైదరాబాదుకు కూడా వాయు కాలుష్యం ముప్పు పొంచి ఉన్నదని ఆయన అధికారి దృష్టికి తీసుకెళ్లారు. కాలుష్యం నుండి ప్రజలను రక్షించాలని 40 మంది సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో



న్యూ హేమ నగర్ కాలనీ అధ్యక్షులు కటకం రాజేష్, చంద్రమౌళి, డాక్టర్ రాజు, మోహన్ రావు, మహమ్మద్ నబీ, రవీందర్ రెడ్డి, ఏం కేశవరెడ్డి పాల్గొన్నారు.

ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొంటూ అప్రమత్తంగా ఉండాలి..

ప్రత్యేక అధికారి పూర్ణచందర్, ఎంపీడీవో శ్రీజా రెడ్డి



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటు చేసుకుంటున్నశీదున రైతులు అప్రమత్తంగా ఉండాలని మంథని ఎంపీడీవో శ్రీజ రెడ్డి, ప్రత్యేక అధికారి పూర్ణ చందర్ తెలిపారు. అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, ఎల్‌నినో ప్రభావం అంశాలపై చర్చించినట్టు వారు తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపడుతున్నారని, రైతులకు అవసరమైన సూచనలు, వ్యవసాయ సలహాలు అందించాలని వారు కోరారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ రైతులకు తగిన సూచనలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే పశువులకు తాగు నీటి సమస్య రాకుండా చెరువులు, కుంటల్లో నీరు ఉండేలా చూడాలని సర్పంచులకు వారు సూచించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అనేక గ్రామాల్లో గ్రామ పంచాయతీలు, అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. టి జి ఈ ఆర్ సి సలహాదారు శశిభూషణ్ కాచే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాబోయే పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని సుమారు రూ.500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈ ఏఎంసీ చైర్మన్ కుడుదులతోపాటు వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ నమోదు గడువును పొడిగించాలి..

ఎన్నికల సంఘానికి టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి

ప్రత్యక్ష సాక్షి హైదరాబాద్

రాష్ట్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు గడువును నవం బర్ 31 వరకు పొడగించా లని టిపిసిసి రాష్ట్ర కార్య దర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గ్రాడ్యుయేట్స్ ఓటరు నమోదు గడువు ఈ నెల 6వ తేదీతో ముగుస్తుందనీ, అయితే దసరా, దీపావళి పండగలు మధ్యలో రావ డంతో చాలామంది అర్హులైన ఓటర్లు తమ పేర్లను పట్ట భద్రుల ఓటరు జాబితాలో సకాలంలో నమోదు చేయించుకోలేక పోయారని తెలిపారు.

అర్హులైన పట్టభద్రులు సకాలంలో ఓటును నమోదు చేసుకో లేనందున వారి ప్రయోజ నాలను దృష్టిలో ఉంచుకొని ఎక్కువమంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగిం చేందుకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు తుది గడువును నవంబర్ 31 వరకు పొడి గించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి టిపిసిసి రాష్ట్ర కార్య దర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీ నర్ శేర్



నర్సారెడ్డి విజ్ఞప్తి చేశారు. అర్హులైన పట్ట భద్రులందరూ తప్పని సరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

చల్దులారగిద్దాం!







ఒకప్పుడు మన పెద్దలు అల్పాహారానికి బదులు చల్దినే తినేవాళ్లు. శ్రీకృష్ణుడు గోపబాలురతో కలిసి చలువ అన్నం, ఇతర పదార్థాలను తినే ఘట్టం 'చల్దులారగించుట' పేరిట పాఠ్యపుస్తకాల్లో చేరింది. నిన్నటి అన్నాన్ని పెరుగు తదితర పదార్థాలతో కలిపి తినేందుకు సిద్ధం చేస్తే దాన్నే చల్ది అన్నం, చద్ది అన్నం అంటాం. మన దగ్గరే కాదు, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఒడిశా ప్రాంతాల్లోనూ దీన్ని చేసుకుంటారు. అయితే చేసే విధానాల్లో కొద్ది కొద్ది తేడాలున్నాయి. ఎలా చేసినా సరే, శరీరాన్ని చల్లబరిచి, సత్తువనిచ్చే చల్ది అన్నం వేసవిలో అమిత ఆరోగ్య ప్రదాయినిగా పని చేస్తుంది. ప్రొబయాటిక్ లక్షణాలూ పుష్కలంగా ఉన్న ఈ తరహా అన్నాలు ఇప్పుడు కార్పొరేట్ డైట్‌లోనూ భాగమైపోయాయి. మరి మండుటెండల్లో మల్లెపువ్వులా చల్లగా ఉండేందుకు మనమూ ఈ అన్నాలను చేసుకుని తిందామా!

1 చద్దన్నం: తెలుగు రాష్ట్రాల్లో చద్దన్నం లేదా గంజి అన్నంగా పిలిచే ఇది అచ్చమైన ప్రొ బయాటిక్ ఆహారం. కడుపులో ఉండే మంచి బ్యాక్టీరియాకు మేలు చేయడమే కాకుండా, శరీరానికి చలవ చేసే స్వభావం కలిగి ఉంటుంది. ఎప్పుడు తిన్నా బలవర్ధకమే అయిన ఈ ఆహారం ఎండకాలం పొద్దునపూట తినడం మరింత శ్రేయస్కరం.

ఎలా చేయాలి?: రాత్రి మిగిలిన అన్నం ఒక గిన్నెలో (మట్టిముంత అయితే మరీ మంచిది) తీసుకుని గడ్డలు లేకుండా మెత్తగా కలపాలి. తర్వాత ఓ మోస్తరు గిన్నె అన్నానికి ఒక పెద్ద గ్లాసుడు నీళ్లను తీసుకుని అందులో పోయాలి. కొందరు ఇక్కడ వేడినీటిని పోస్తారు. ఏదైనా ఫర్వాలేదు. అంతే మోతాదులో అంటే దాదాపు అన్నం మునిగేలా కాచిన పాలు పోయాలి. ఇవి కాస్త గోరువెచ్చగా అనిపించినప్పుడు ఓ స్పూను పెరుగును వేసి కలియబెట్టాలి. కాస్త పెద్ద ముక్కలుగా తరుక్కున్న ఉల్లిపాయలు, కడిగిన పచ్చిమిరపకాయలు కూడా అందులో వేసి మూతబెట్టాలి. తెల్లవారాక అన్నాన్ని బాగా కలిపి, కాస్త ఉప్పు జోడించి, ఏదైనా ఊరగాయ నంచుకుని తింటే ఆహా.. అమృతం అనిపించేలాంటి రుచి వస్తుంది.

2 తరవాణి: తెలుగు రాష్ట్రాల్లో మరో సుప్రసిద్ధ చల్ది అన్నం తరవాణి. ఇది ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో చేస్తారు. పకాలన్నం అని కూడా పిలుస్తారు. ఎండవేళ శరీరానికి చలవ చేయడమే కాదు, ఎంతో బలాన్నీ ఇస్తుంది. ఉగాది రోజు కుండలాంటి మట్టిగిన్నె లేదా కాస్త పెద్దముంత కొని శ్రీరామ నవమి రోజున తరవాణి తయారీ ప్రారంభిస్తారు. జూన్‌లో బాగా వానలు పడే వరకూ ఇది కొనసాగుతుంది. ఆ రోజు కుదరకపోతే మరో మంచిరోజు చూసుకుని, నీళ్లలో నానబెట్టి తుడిచి పెట్టుకున్న కుండకు పసుపురాసి బొట్టు పెట్టి మొదలుపెడతారు.

తయారీ విధానం: ముందుగా ఒక గిన్నెడు గంజి ఒంపి పక్కకు పెట్టుకోవాలి. దాన్ని కుండలో పోసి, చల్లారిన అన్నం అందులో వేసుకొని మూత పెట్టుకోవాలి. ఈ కుండను గాలి తగిలే శుభ్రమైన ప్రదేశంలో ఉంచాలి. దీన్ని ఇలా మూడు రోజులపాటు వదిలేయాలి. అప్పుడు మూత తీసి చూస్తే పులిసిన ద్రవం ఉంటుంది అదే తరవాణి, అందులో ఉండే అన్నాన్ని తరవణ్ణం అని పిలుస్తారు. ఇందులో ప్రొ బయాటిక్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇలా మూడు రోజుల తర్వాత పై తేటను ఒంపుకుని అందులో కాస్త మజ్జిగ, ఉప్పు, దబ్బాకులు వేసి వేసవి పానీయంలా తాగుతారు. వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది ఇది. ఈ పులిసిన అన్నాన్ని ఉప్పు, పచ్చడి, ఉల్లిగడ్డలు, పచ్చిమిరపకాయల ఆదరువుతో అల్పాహారంగా తీసుకుంటారు. అయితే ఈ కుండలోని పదార్థం వాడుకున్నాక చివర్లో కొంత మిగుల్చుతారు. అందులోనే ఆ రోజు వంపిన గంజి, మిగిలిన అన్నం వేస్తారు. అలా వారం, పది రోజులపాటు కొనసాగిస్తారు. తర్వాతే కుండ ఖాళీ చేసి బియ్యప్పిండిలాంటి వాటితో శుభ్రం చేసి, మళ్లీ గంజి అన్నం వేయడం మొదలు పెడతారు. అయితే తొలిరోజు వేసిన అన్నం చివరిరోజు దాకా పాడవకపోవడం ఇందులోని ప్రత్యేకత. కుండకడిగే రోజు అందులోని పదార్థాన్ని కాస్త పక్కకు పెట్టి, కడిగిన కుండలో దాన్ని వేసి, మళ్లీ ఆ రోజు గంజి, అన్నం కలుపుతారు.

3 నీరాహారం: చద్దన్నం తరహాలోనే తమిళనాడు, కేరళ ప్రాంతంలో నీరాహారంను చేసుకుంటారు. అయితే ఇది మన అన్నంలా ఘనపదార్థంలా కాకుండా జావ తరహాలో ఉంటుంది.


దీన్ని బియ్యం లేదా జొన్నలతో చేస్తారు.మనలాగే బాగా వేడి ఉండే ఆ రాష్ట్రాల్లోనూ చలవ కోసం ఇలాంటి ఆహారాన్ని తీసుకుంటారు.అల్సర్లను తగ్గించే స్వభావం దీనికి ఉంటుందట. నిశినీర్, పులిచాతన్ని, సొరుతన్నిలాంటి రకరకాల పేర్లతో పిలుస్తారు.

ఎలా చేస్తారంటే?: కొద్దిగా అనాన్ని ఒక గిన్నెలోకి తీసుకుని, అది మునిగేలా నీళ్లు పోసి మూతబెట్టి రాత్రంతా వదిలేయాలి. ఉదయం అయ్యాక నీళ్లలో ఉన్నఅన్నాన్ని మెత్తగా మెదిపి,సన్నగాతరిగిన కొత్తి మీర, కరివేపాకు, పచ్చిమిరపకాయలు, ఉల్లిగడ్డ ముక్కలు వేయాలి. కాస్త ఉప్పు కూడా వేసి, కొద్దిగా నీళ్లు పోసి చిలికిన పెరుగు లేదా చిక్కటి మజ్జిగను కూడా జోడించాలి. ఇప్పుడు పదార్థాలన్నీ అన్నానికి పట్టేలా చేతితో నలుపుతూ కలపాలి. పల్చగా ద్రవ రూపంలో ఉండే ఈ నీరాగా(హా)రాన్ని గ్లాసుల్లో పోసుకుని పొద్దునపూట తాగుతారు.

4 రైస్ కంజి: వేసవి తాపాన్ని తట్టుకునేందుకు శరీరాన్ని సిద్ధం చేసే మరో రకం చల్ది అన్నం రైస్ కంజి. దీన్ని ఎక్కువగా కేరళలో చేసుకుంటారు. ఒడిశా, తమిళనాడుల్లో కూడా ఇదే పేరుతో దాదాపు ఇదే తరహా చల్ది అన్నాన్ని తయారు చేసుకుని తింటుంటారు. ఇది అజీర్తి, ఎసిడిటీలాంటి వాటిని తగ్గించి కడుపులోని హానికారక పదార్థాలను బయటికి పంపించేందుకు సాయపడుతుంది.

చేస్తారిలా..: ముందురోజు మధ్యాహ్నం వండి పెట్టుకున్న అన్నాన్ని ఓ పెద్ద కప్పెడు.. మట్టిపాత్రలోకి తీసుకోవాలి. తర్వాత అందులో ఓ కప్పు మంచినీళ్లు పోయాలి. రాత్రంతా℅% అంటే ఎనిమిది నుంచి పదిగంటల పాటు ఇలా వదిలేయాలి. ఈ సమయంలో అన్నం దాదాపు మొత్తం నీళ్లను పీల్చుకుంటుంది. ఇప్పుడు మట్టిపాత్రలో ఉన్న ఈ పదార్థాన్ని మిక్సీలో వేసి మరీ పేస్ట్ కాకుండా తిప్పాలి. దాన్ని మరో గిన్నెలోకి మార్చుకుని కాస్త ఉప్పు, ఓ అరకప్పు గట్టి పెరుగు కలుపుకోవాలి. పొయ్యి మీద చిన్న మూకుడు పెట్టుకుని, కొద్దిగా కొబ్బరినూనె వేసి పోపు గింజలు చిటపటలాడాక, కాస్త ఇంగువ వేయాలి. అందులోనే సన్నగా తరిగిన కరివేపాకు, కొత్తిమీర, ఉల్లిగడ్డలు, పచ్చిమిరపకాయలు వేసి తురిమిన అల్లాన్ని జోడించాలి. రవ్వంత ఉప్పు కూడా వేశాక℅% ఈ పోపును ఇందాక మిక్సీ పట్టి పెట్టుకున్న మిశ్రమానికి కలుపుకొంటే రైస్ కంజీ సిద్ధమైనట్టే. ఆరు నెలల పిల్లలు మొదలు తొంభై ఏండ్ల పెద్దల దాకా ఎవరైనా దీన్ని హాయిగా తినొచ్చు. అల్పాహారంగానే కాదు, కొందరు మధ్యాహ్నం పూటా ఓ పట్టు పడతారు.

పొట్టను పట్టించుకుందాం



మన శరీరాలకు పోషణ మనం తినే ఆహారం నుంచే లభిస్తుంది. శరీరం బాగుండాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. దురదృష్టవశాత్తూ ఇప్పుడు చాలామంది జంక్ ఫుడ్, రిఫైన్డ్ పిండి, చక్కెరలు, ఉప్పు, రసాయనాలు, ప్రిజర్వేటివ్‌లు ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటున్నారు. ఇలాంటి ఆహారాలు జీర్ణ సమస్యలతోపాటు ఇతర ఆరోగ్య సమస్యలకు బాటలు వేస్తాయి. అంతేకాదు మసాలా, వేపుడు ఆహారాలు కూడా పొట్టలో అసౌకర్యం కలుగజేస్తాయి. కాబట్టి, పొట్టకు మేలు చేసే ఆహారాన్ని మన భోజనంలో భాగం చేసుకోవాలి.

యోగర్ట్: పొట్ట ఆరోగ్యానికి యోగర్ట్ మంచి ఆహారం. రోజూ యోగర్ట్ తీసుకోవడంవల్ల జీర్ణ సమస్యలనుఅధిగమించవచ్చు. ఉదయం వేళలో, మధ్యాహ్నం భోజన సమయంలో యోగర్ట్ తీసుకోవడం మంచిది.

హోల్ గ్రెయిన్స్: ముతక ధాన్యాలు (హోల్‌గ్రెయిన్స్) పొట్టకు మేలుచేసేవిగా పరిగణిస్తారు. గోధుమలు, ఓట్స్, బియ్యం, ఇతర హోల్‌గ్రేన్స్ నుంచి ఆహారం తీసుకోవాలి. ఇవి పొట్టకు మంచివి. వీటిలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది.

అరటిపండు: బాగా మాగిన అరటిపండు పొట్టకు ఎంతో మేలుచేస్తుంది. ఇందులో పొటాషియం ఉంటుంది. అరటిపండు తినడం వల్ల అరుగుదల మెరుగుపడుతుంది. ఎన్నో పొట్ట సమస్యలు కూడా పారిపోతాయి. అరటిపండు తినడం పొట్టకు సంబంధించిన గ్యాస్ట్రో ఇంటెస్టినల్ సమస్యలను తగ్గిస్తుంది.

పొప్పడిపండు: పొప్పడిపండు అరుగుదలకు సహాయకారిగా ఉంటుంది. పొట్టను శుభ్రం చేసే పోషకాలకు ఇది గని. అలా పొప్పడిపండు మలబద్ధకాన్ని నివారిస్తుంది. అరుగుదల మొదలుకుని గుండెలో మంట, అజీర్తి తదితర సమస్యలను దూరం చేస్తుంది.

అల్లం: అల్లాన్ని పొట్టకు మేలుచేసేదిగా పరిగణిస్తారు. వికారం, కడుపునొప్పితో బాధపడుతున్నవాళ్లకు అల్లం మంచిది. రోజువారీగా భోజనంలో ఏదో విధంగా అల్లాన్ని చేర్చుకోవడం మంచిది.

వేప పండ్ల గురించి ఈ నిజాలు తెలుసా..?

ప్రకృతి మనకు అందించిన ఆరోగ్య ప్రదాయిని ఇవి..!

వేప చెట్టు లేని ఊరిలో అసలు ఉండకూడదు.. అని మన పూర్వీకులు చెబుతుండేవారు. ఎందుకంటే ఆయుర్వేద ప్రకారం వేప అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఈ చెట్టులోని ప్రతి భాగం మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అందుకనే మన పెద్దలు వేప చెట్టు గురించి అంత గొప్పగా చెబుతుండేవారు. వేప చెట్టుకు చెందిన ఆకులు, బెరడు, పువ్వులు.. ఇలా అన్నీ ఉపయోగకరమే. అలాగే వేప పండ్లు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. వేప పండ్ల నుంచి నూనెను తీసి ఉపయోగిస్తుంటారు. వేప పండ్లను కొందరు ఎండబెట్టి డ్రై ఫ్రూట్స్ రూపంలో తింటారు. వే పండ్లను నేరుగా తింటే చేదుగా ఉంటాయి. కనుక వాటిని ఎండ బెట్టి తినవచ్చు. వేప పండ్లను తినడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది.

నులి పురుగుల సమస్యకు..: వేప పండ్లలో యాంటీ వార్మ్ గుణాలు ఉంటాయి. అంటే పొట్టలో నులి పురుగులు ఉన్నవారు ఈ పండ్లను తింటే ఆ పురుగులు నశిస్తాయి. వేప పండ్లలో ఉండే సమ్మేళనాలు పొట్టలో ఉండే పురుగులను చంపేస్తాయి. దీంతో నులి పురుగుల సమస్య నుంచి బయట పడవచ్చు. పెద్దలకే కాదు ఈ చిట్కా పిల్లలకు కూడా మేలు చేస్తుంది. వేప పండ్లలో యాంటీ మలేరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తీసుకుంటే మలేరియా నుంచి త్వరగా కోలుకుంటారు. ఈ పండ్లలో ఉండే సమ్మేళనాలు మలేరియాకు కారణం అయ్యే క్రిములను చంపేస్తాయి. దీంతో జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. వేప పండ్లలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటుంటే నొప్పులు, వాపులు తగ్గుతాయి. ముఖ్యంగా కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

చర్మ సమస్యలకు..: వేప పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలపై పడే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలు సురక్షితంగా



ఉంటాయి.క్యాన్సర్, గుండె జబ్బులవంటి ప్రాణాంతకవ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. వేప పండ్ల గుజ్జును రాస్తుంటే ఎలాంటి చర్మ సమస్యలు అయినా ఇట్టే తగ్గిపోతాయి. గజ్జి, తామరతోపాటు చర్మంపై వచ్చే దురదలు, దద్దుర్లు తగ్గిపోతాయి. వేప పండ్లలో యాంటీ సెప్టిక్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలను తగ్గిస్తాయి. వేప పండ్లు అందుబాటులో లేకపోతే వాటి నుంచి తీసిన నూనెను కూడా చర్మ సమస్యలను తగ్గించేందుకు ఉపయోగించవచ్చు.

జీర్ణ వ్యవస్థకు..: వేప పండ్లను తింటుంటే జీర్ణ వ్యవస్థకు ఎంతగానో మేలు జరుగుతుంది. జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. మలబద్ధకం నుంచి బయటపడతారు. గ్యాస్,అసిడిటీ, కడుపుఉబ్బరం వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. శరీరం శుభ్రంగా మారుతుంది. రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు వేప పండ్లలో ఉన్నాయని ఆయుర్వేదం చెబుతోంది. వేప పండ్లను రోజూ తింటుంటే రక్తంశుద్ధి అవుతుంది.దీంతో రక్త సంబంధ వ్యాధుల నుంచి బయట పడవచ్చు. వేప పండ్లలో సహజసిద్ధమైన ఇన్‌సెక్టిసైడల్ గుణాలు ఉంటాయి. అంటే ఈ పండ్ల ద్వారా పురుగులు, క్రిమి కీటకాలను నాశనం చేయవచ్చు. ముఖ్యంగా వ్యవసాయం చేసేవారికి ఈ పండ్లు సహజసిద్ధమైన ఎరువుగా, పోషక పదార్థంగా ఉపయోగ పడతాయి. దీంతో పంటను నాశనం చేసే పురుగులు, క్రిమికీటకాలు నశిస్తాయి. అలాగే పంటకు పోషణ లభించి దిగుబడి ఎక్కువగా వస్తుంది. ఇలా వేప పండ్లతో అనేక లాభాలను పొందవచ్చు.

మన చుట్టూ పరిసరాల్లోనే కనిపించే పువ్వులు ఇవి..



చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా నీలి రంగులో ఉండే ఈ పువ్వులను మీరు గమనించారా..? ఇవి మన చుట్టూ పరిసరాల్లోనే కనిపిస్తుంటాయి. శంఖపుష్పి అనే తీగ జాతికి చెందిన మొక్కకు ఈ పువ్వులు పూస్తాయి. ఈ పువ్వులు తెలుపు లేదా నీలి రంగులో ఉంటాయి. అయినప్పటికీ నీలి రంగు పువ్వులతోనే మనకు ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. ఆయుర్వేదంలో పలు రకాల ఔషధాలను తయారు చేయడంతోపాటు పలు వ్యాధులను నయం చేసేందుకు శంఖపుష్పి మొక్కను ఉపయోగిస్తుంటారు. ఈ మొక్కకు చెందిన తీగ, వేర్లు, ఆకులు కూడా ఉపయోగకరమే. అయితే సాధారణంగా ఈ మొక్కకు పూసే నీలి రంగు పువ్వులనే అధికంగా ఉపయోగిస్తుంటారు. ఈ పువ్వుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి.

మెదడుకు టానిక్..: శంఖపుష్పి పువ్వులను వాడడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఏకాగ్రతగా పనిచేస్తారు. ఏదైనా అంశంపై ఎక్కువగా దృష్టి పెట్టగలుగుతారు. దీంతో ఆలోచనా శక్తి పెరుగుతుంది. పనిచేసే విషయాల్లో రాణిస్తారు. తెలివి తేటలు పెరుగుతాయి. మెదడు వికాసం చెంది యాక్టివ్‌గా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. బద్దకం పోతుంది.

విడిచిపెట్టకుండా తెచ్చి వాడండి.. ఎందుకంటే..?

ఎల్లప్పుడూ ఉత్సాహంగా కనిపిస్తారు. మానసిక శక్తి పెరుగుతుంది. మానసికంగా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటారు. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. డిప్రెషన్‌తో బాధపడుతున్నవారికి ఈ పువ్వులు చక్కని ఔషధంలా పనిచేస్తాయి. మానసికంగా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారు. శంఖపుష్పి మెదడుకు టానిక్‌లా పనిచేస్తుంది. మెదడు కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో వృద్ధాప్యంలో మతిమరుపు రాకుండా చూసుకోవచ్చు.

గాఢ నిద్ర కోసం..: శంఖపుష్పి పువ్వులను వాడితే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. మరుసటి రోజు ఉదయం ఉత్సాహంగా నిద్ర లేస్తారు. ఈ పువ్వుల్లో బయో యాక్టివ్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. శంఖపుష్పి పువ్వుల్లో హైపో లిపిడెమిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పువ్వులను వాడితే శరీరంలోని కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

ఎలా వాడాలి..?: శంఖపుష్పి పువ్వుల్లో ఇమ్యునో మాడ్యులేటరీ గుణాలు ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడేలా చేస్తాయి. శంఖపుష్పిని వాడడం వల్ల జీర్ణ శక్తి మెరుగు పడుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. ఇలా ఈ పువ్వులతో అనేక లాభాలను పొందవచ్చు. అయితే ఈ పువ్వులను ఎలా వాడాలంటే.. నాలుగైదు శంఖపుష్పి పువ్వులను తీసుకుని నీటిలో వేసి మరిగించి అనంతరం వడకట్టాలి. ఈ నీళ్ల గోరు వెచ్చగా ఉండగానే అందులో కాస్త నిమ్మరసం, తేనె కలిపి తాగేయాలి. ఈ విధంగా శంఖపుష్పి పువ్వులను వాడుతుంటే ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చు.

గౌట్‌కు మందు కాకరకాయ



ప్రస్తుతం మనదేశంలో చాలామంది యూరిక్ ఆమ్లం సమస్యతో బాధపడుతున్నారు. మన శరీరంలో ప్యూరిన్ అనే మూలకం విచ్ఛిన్నం వల్ల యూరిక్ ఆమ్లం తయారవుతుంది. ఇది రక్తం ద్వారా కిడ్నీలకు చేరుతుంది. మూత్రం ద్వారా బయటికి వెళ్లిపోతుంది. అయితే, యూరిక్ ఆమ్లం మూత్రంలో బయటికి వెళ్లనప్పుడు శరీరంలో దాని పరిమాణం పెరుగుతూ వస్తుంది. దీనివల్ల కీళ్లనొప్పులు వస్తాయి. లేవడం, కూర్చోవడం కష్టమైపోతుంది. దీన్నే గౌట్ అని పిలుస్తారు. యూరిక్ ఆమ్లం పేరుకోవడం వల్ల గుండెజబ్బులు, అధిక రక్తపోటు, కిడ్నీలో రాళ్లు, ఆర్థరైటిస్ లాంటి సమస్యలూ తలెత్తుతాయి. కాబట్టి, దీన్ని సరైన సమయంలో గుర్తించి అదుపులో పెట్టుకోవాలి. ఈ దిశగా కాకరకాయ జ్యూస్ మంచి ఔషధంగా పనిచేస్తుంది. ఆహార విధానంలో ఏవైనా మార్పులు చేసుకోవడానికి ముందు వైద్యుల సలహా తప్పనిసరి.

కాకరకాయ జ్యూస్ ప్రయోజనాలు ఏంటో చూద్దాం

యూరిక్ ఆమ్లం తగ్గింపులో కాకరలో ఔషధ గుణాలు అపారం. ఓ గ్లాసెడు కాకరకాయ రసం క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలో యూరిక్ ఆమ్లం స్థాయిలు సహజంగానే తగ్గిపోతాయి. కాకరలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, కాల్షియం, బీటా కెరాటిన్ లాంటివి సమృద్ధిగా ఉంటాయి. ఇవి గౌట్ నివారణలో దోహదపడతాయి.

మధుమేహానికి మందుగా: మధుమేహం నియంత్రణలో కూడా కాకరకాయ ఎంతో ప్రయోజనకారి. విటమిన్ ఎ, సి, బీటా కెరాటిన్, ఇతర మినరల్స్, ఫైబర్ వల్ల ఇది ఇన్సులిన్‌లా పనిచేస్తుంది. రక్తంలో పెరిగే చక్కెర స్థాయిల నిర్వహణలో గొప్పగా ఉపయోగపడుతుంది.

ఎలా తీసుకోవాలి?: ప్రతిరోజూ పొద్దునే పరగడుపున ఓ సగం కప్పు కాకరకాయ జ్యూస్ తీసుకోవాలి. దీనికి సైంధవ లవణం, లేదంటే నిమ్మరసం కలుపుకొంటే చేదు తగ్గుతుంది. గౌట్, ఆర్థరైటిస్ సమస్యల విషయంలో కాకరకాయ జ్యూస్ మేలుచేస్తుంది. జ్యూస్ ఒక్కటి మాత్రమే కాకుండా, కాకరకాయతో రకరకాల కూరలు చేసుకుని తినడమూ మంచిదే. కాకరకాయ పొడి కూడా తీసుకోవచ్చు. దీనికోసం కాకరకాయను బాగా కడగాలి. ఆ తర్వాత దాన్ని ముక్కలుగా చేసి, నీడలో ఆరబెట్టాలి. ఆ తర్వాత వాటిని నూరి పొడిగా చేసుకోవాలి. ఈ పొడిని రోజూ పొద్దునే సగం టీస్పూన్ గానీ, టీస్పూన్ గానీ నీళ్లతో కలుపుకొని సేవించాలి.

మహా పాదయాత్రలో పాల్గొన్న బిజెపి పార్టీ మెట్‌పల్లి కోరుట్ల నాయకులు..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి బిజెపి పార్టీ కార్యాలయం మంగళవారం

అదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో బిజెపి ఆధ్వర్యంలో జరుగుతున్న మహా పాదయాత్రలో ముఖ్య అధిదులుగా పాల్గొన్న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జిహాహాహాసునీల్ బన్సల్ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచందర్ రావు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిహాహాబండి సంజయ్ కుమార్ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్హాహాతెలంగాణ శాసన సభ పక్ష నేత నిర్మల్ శాసన సభ్యులుహాఏలేటి మహేశ్వర్ రెడ్డి గార్లతో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్‌హాహావారితోపాటు బిజెపి కౌన్సిలర్లు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

2034 రోజులుగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు..

శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో పేదలకు అన్నార్తులకు మరియు భక్తులకు గత 2034 రోజులుగా నిరంతరం అన్నదానం నిర్వహించడం దీనికి దాతలు అందించే ప్రతి రూపాయి ప్రతి ఒక్కరి సహకారం ఆకలితో ఉన్న వారి కడుపు నింపడానికి ఉపయోగపడుతోందని నేటి సమాజంలో ఎంతో మంది ఆకలితో అలమటిస్తున్న పరిస్థితుల్లో మనకు ఉన్న దానిలో కొంత భాగాన్ని అవసరంలో ఉన్న వారికి పంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మన పుట్టినరోజులు వివాహవార్షికోత్సవాలు పండుగలు, మరియు పితృదేవతలస్మరణ వంటి శుభ సందర్భాలను పురస్కరించు కుని అన్నదాన కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఎంతో పుణ్యమైనదని నేటి అన్నదాతలుగా నూజిలాండులో పుట్టినరోజు జరుపుకుంటున్న దొంతుల కాత్యాయని పుట్టినరోజు సందర్భంగా వీరి భర్త లావణ్ కుమార్ మరియు కుటుంబ సభ్యులు హైదరాబాదులో పుట్టినరోజు జరుపుకుంటున్న లక్కాకుల నాగశిరీష పుట్టినరోజు సందర్భంగా వీరి భర్త రవికుమార్ మరియు కుటుంబ సభ్యులు శాశ్వత అన్నదాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి సాంబశివ్ శైలజ దంపతులు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత మరియు వీరి కొడుకులు కోడళ్ళు ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష



సాయికృష్ణ ఉన్నారని ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతిదాతకు ట్రస్ట్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ మరింతమంది సేవాభావం కలిగినవారు ఈమహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుతూ మన మందరం చేయి చేయి కలుపుదాం ఆకలిలేని సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం అంతే కాకుండా ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం మానవత్వాన్ని చాటుదామని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ పొలాస రాజేందర్ సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొంటూ అప్రమత్తంగా ఉండాలి..

మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మండల పరిషత్ ప్రత్యేక అధికారి పూర్ణ చందర్ అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించగా, ఎంపీడీవో శ్రీజా రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, టీజీఈఆర్సీ సలహాదారు శశిభూషణ్ కాచే, తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, ఎల్‌నినో ప్రభావం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని, రైతులకు అవసరమైన సూచనలు, వ్యవసాయ సలహాలు అందించాలని కోరారు.

వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ రైతులకు తగిన సూచనలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే పశువులకు తాగు నీటి సమస్య రాకుండా చెరువులు, కుంటల్లో నీరు ఉండేలా చూడాలని సర్పంచులకు సూచించారు. ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అనేక గ్రామాల్లో గ్రామ పంచాయతీలు, అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత



భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాబోయే పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని సుమారు రూ. 500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గోశాలలకు 1,100 గడ్డిమోపుల పంపిణీ చేసిన వల్లెపల్లి శ్రీనివాసరావు..

యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా నాగారం గ్రామంలో మంగళవారం రోజున వల్లేపల్లి శ్రీనివాసరావు మూగజీవాల పట్ల ప్రేమ, గోమాతల సంరక్షణలో భాగంగా కోటగిరి మండల కేంద్రంలో శ్రీ వల్లెపల్లి శ్రీనివాసరావు యువసేన ఆధ్వర్యంలో గోశాలలకు గడ్డిమోపుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నిజామాబాద్ లోని నాగారం గోశాలకు 750 గడ్డిమోపులు బోధన్ లోని ఏకచక్రేశ్వర గోశాలకు 350 గడ్డిమోపులు మొత్తం 1,100 గడ్డిమోపులను శ్రీ వల్లెపల్లి శ్రీనివాసరావు పంపించడం జరిగింది. వేసవి కాలంలో గడ్డి కొరతతో ఇబ్బంది పడుతున్న గోశాలలకు ఈ గడ్డిమోపులు ఎంతగానో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. మూగజీవాల ఆకలి తీర్చేందుకు తన వంతు సహాయాన్ని అందించడం అభినందనీయమని



పలువురు ప్రశంసించారు. గోసేవతో పుణ్యం లభిస్తుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపట్టాలని స్థానికులు ఆకాంక్షించారు.

వర్నిలో నిర్మాణంలో ఉన్న 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి..



యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

వర్ని మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను స్వయంగా కలిసి వారికి అందుతున్న వైద్య సేవలు, సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందుతుందా లేదా అనే విషయంపై వైద్యులను ఆరా తీశారు.

అనంతరం డీసీహెచ్ఓ శ్రీనివాస్ ప్రసాద్ తో మాట్లాడి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది వివరాలు, ఖాళీ పోస్టుల భర్తీ, అవసరమైన వైద్య పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాల గురించి చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వైద్య అధికారులకు పలు సూచనలు చేశారు.

పలు గ్రామాలలో పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా సంజయ్..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి మండలం జగ్గసాగర్ ఆత్మకూర్ గ్రామాల్లోని పాఠశాలలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, మౌలిక సదుపాయాలు, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారుహాహాఅనంతరం పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి చదువుల పురోగతిని, పరీక్షలకు చేస్తున్న సన్నద్ధతను అడిగి తెలుసుకున్నారు పదవ తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదువుతూ మంచి మార్కులు సాధించాలనిహాహాఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలని సూచించారు విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ పదవ తరగతి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది పడేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లహాహాపేర్కొన్నారు.

బాణసంచా దుకాణాలకు అనుమతులు తప్పనిసరి : కమిషనర్

డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక బాణసంచా దుకాణాల ఏర్పాటు కోసం వ్యాపారస్థులు అనుమతులు తీసుకోవాలని క్యాతనపల్లి కమిషనర్ మురళీకృష్ణ తెలిపారు. బాణసంచా దుకాణాలు ఇళ్ల మధ్య, నివాస ప్రాంతాలు, ప్రజలకు ప్రమాదం కలిగించే ప్రదేశాలలో ఏర్పాటు చేయరాదని సూచించారు. అనుమతులు పొందిన నిర్దేశిత స్థలంలో మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల నుంచి అనుమతులు పొందాలన్నారు.



ఎమ్మెల్యే ఆది సహకారంతో వార్డుల అభివృద్ధి : మున్సిపల్ చైర్మన్ రాజు



శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ వేములవాడ పట్టణ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా 15వ వార్డ్ సంతోష్ నగర్ లో, 4 వ వార్డ్ జంబి గద్దె వద్దు గల ఏరియాలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని, ఉపయోగిస్తున్న నిర్మాణ సామాగ్రి నాణ్యతను క్షేత్రస్థాయిలోని పరిస్థితులపై సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక సహాయ సహకారాలతో పట్టణంలో ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక కృషితో సుమారు నాలుగు కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో పట్టణంలోని వార్డుల అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూరుతున్నాయని, ఆయన మార్గదర్శకత్వంలో ప్రతి వార్డులోనూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడటం వల్ల ప్రజలకు పారిశుధ్య సమస్యల నుంచి శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు రాకపోకలు సుగమం అవుతాయని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని అధికారులకు, కాంట్రాక్టర్లకు స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనుల్లో జాప్యం వహించకుండా త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అధికారులు ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తయ్యేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ తోటరాజు, టీఓ అన్వేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మిక నాయకుడిని పరామర్శించిన ఇనుముల..

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని మున్సిపల్ పరిధిలో గల వాగు గడ్డ వీధిలో నివాసం ఉండే పెద్దపల్లి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు, మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన బూడిద గణేష్ కి కొద్దీ రోజుల క్రితం బైపాస్ సర్జరీ జరిగి,ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొంటుండగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారి ఆరోగ్య స్థితిని, చికిత్స గురించి అడిగి,వారు త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలో కార్మికుల సంక్షేమం కోసం తిరిగి కృషి చేయాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథని మాజీ ఉపసర్పంచ్, హైకోర్టు



న్యాయవాది ఇనుముల సతీష్, 7వ వార్డుకు చెందిన విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకుడు కాయితోజు సమ్మయ్య పాల్గొన్నారు..

మంథని పట్టణ అభివృద్ధిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టి : కౌన్సిలర్ పెంటరి రాజు



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని పట్టణంలోని చిల్డ్రన్స్ పార్క్ నుండి దహగం వారి మూల వరకు నూతన రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మంగళవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని పట్టణ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా రెండు కోట్ల 56 లక్షలతో డిపో ముందున్న గోదావరిఖని మెయిన్ రోడ్ నుండి చిల్డ్రన్స్ పార్క్ వరకు అలాగే రెడ్డి భవన్ నుండి ఎరుకల గూడెం మెయిన్ రోడ్డు వరకు 2 కోట్ల 25 లక్షలతో ఇరువైపులా డ్రైనేజీ సౌకర్యంతో పనులు పూర్తయి అన్నారు. ప్రస్తుతం 40 లక్షలతో ప్రారంభమైన ఈ రోడ్డుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ద్వారా సుమారు 30 ఛాంబర్ లతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పూర్తి నాణ్యతతో పనులు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని 10వ వార్డ్ కౌన్సిలర్ పెంటరి రాజు తెలిపారు. రోడ్డు పనులను మున్సిపల్ ఏఈ మౌనిక, కాంట్రాక్టర్ శ్రీరామ్ పరిశీలించారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com